ఎమ్మెల్యే సామేల్ గతం గుర్తెరిగి మాట్లాడాలి

మాట్లాడుతున్న యాకూబ్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు

● బీఆర్ఎస్ నేత కొణతం యాకూబ్‌రెడ్డి

మోత్కూరు, మార్చి5: తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల గతాన్ని తలుచుకొని మాట్లాడితే మంచిదని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు, మోత్కూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొణతం యాకూబ్‌రెడ్డి అన్నారు. మోత్కూరులో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎమ్మెల్యే పదవీలో ఉండి తన స్థాయికి తగినట్లుగా మాట్లాడటం నేర్చుకోవాలన్నారు. బీఆర్ఎస్, కేసీఆర్ లేకపోతే సామేల్ అనే వారెవరోనని తెలిపారు. తెలంగాణ కోసం పదవులను త్యాగం చేసిన తొలి సీఎం కేసీఆర్‌ను, మాజీ మంత్రి హరీశ్‌రావు ఎక్కడ.. పదవుల కోసం పార్టీ మారి గెలిచిన తర్వాత పదవులనే అమ్ముకునే మీరెక్కడ అంటూ నిలదీశారు. నియోజకవర్గంలో ప్రజలందరూ నీ వైఖరిపై తిరుగుబాటు చేస్తుంటే మతిభ్రమించి మాట్లాడటం వల్ల సొంత పార్టీ నాయకులే ఛీ కొడుతున్న విషయాన్ని మరిచిపోవద్దని చెప్పారు. మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు చుట్టూ తిరిగి ప్రాధేయపడటంతో నమ్మి రెండు పర్యాయాలు గిడ్డంగుల సంస్థకు చైర్మన్‌గా సామేల్ అప్పగిస్తే లక్షల రూపాయలు దండుకొన్నది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిచి మున్సిపల్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్లను పైసలకు అమ్ముకున్నది వాస్తవం కాదా అని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను విస్మరించడంతో చేతికొచ్చిన వరి పొలాలు ఎండి పోతుంటే చూసి ఉద్వేగానికి గురైన మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డిపై కామెంట్ చేయడానికి ఎమ్మెల్యే సామేల్‌కు సిగ్గుండాలని మండిపడ్డారు. ఎమ్మెల్యేగా గెలిచి 17 నెలలు గడిచినా తుంగతుర్తి నియోజకవర్గంలో కొత్తగా తెచ్చిన నిధులెన్ని, చేసిన పనులేవో చర్చకు సిద్ధమా అని సవాల్ చేశారు. కాంగ్రెస్ ప్రజా పాలనలో సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్రాభివృద్ధి కోసం చేస్తున్న మంచి పనులపై, తాను నియోజకవర్గం కోసం చేసిన అభివృద్ధిపై నమ్మకం ఉంటే రాజీనామా చేసి ఇప్పుడు గెలిచి నిరూపించాలన్నారు. తాను ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు మోత్కూరులో ఆర్టీసీ బస్సు డిపో, ప్రభుత్వడిగ్రీ కళాశాల ఏర్పాట్లు, అసంపూర్తిగా ఉన్న బునాదిగాని కాల్వ పునరుద్ధరణ పనుల కోసం కృషి చేయాలని సూచించారు. సమావేశంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పొన్నెబోయిన రమేశ్, పట్టణ కార్యదర్శి గజ్జి మల్లేశ్, నాయకులు కొండ సోంమల్లు, పి.విష్ణుమూర్తి పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ కార్మికులకు గుర్తింపు కార్డులు

గుర్తింపు కార్డులు అందజేస్తున్న ఎంపీడీఓ జితేందర్‌రెడ్డి

వలిగొండ, మార్చి5 : మండలంలోని గ్రామాల పంచాయతీ కార్మికులకు ఎంపీడీఓ జితేందర్‌రెడ్డి బుధవారం గుర్తింపు కార్డులను అందజేశారు. ఎంపీడీఓ కార్యాలయం వద్ద గ్రామ పంచాయతీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్, సీఐటీయూ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ సిబ్బంది తమకు ఒకటో తేదీన వేతనాలు అందించాలని, గ్రామ పంచాయతీ కార్మికులకు ప్రత్యేక బడ్జెట్‌ను ప్రభుత్వం కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి తుర్కపల్లి సురేందర్,
ఎడవెల్లి ఎల్లమయ్య, కొండె నర్సింహ, గంగాపురం సురేందర్, ఉక్కుర్తి రాములు, బోడ వెంకటేశం, కందుల లింగస్వామి, సూరారం మధు, చెరుకు అంజయ్య, పోలెపాక లలిత, పావురాల శ్రీను, కల్కూరి స్వామి, నీలం రాజు పాల్గొన్నారు.

గ్రంథాలయ పార్ట్‌టైమ్ స్వీపర్ల సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడిగా శ్రీనివాస్

శ్రీనివాస్

ఆత్మకూరు(ఎం), మార్చి5 : గ్రంథాలయ పార్ట్‌టైమ్ స్వీపర్ల సంఘం సమావేశం బుధవారం హైదరాబాద్‌లో జరిగింది. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని గ్రంథాలయంలో పార్ట్‌టైమ్ స్వీపర్‌గా విధులు నిర్వహిస్తున్న ఎలగందుల శ్రీనివాస్‌ను ఆ సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడిగా ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రంథాలయాల్లోని పార్ట్‌టైమ్ స్వీపర్లకు రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనం అందజేసి ఉద్యోగ భద్రత కల్పించాలని శ్రీనివాస్ కోరారు.

చేనేత పాదుపు పథకంపై క్షేత్రస్థాయి పరిశీలన

భూదాన్‌పోచంపల్లిలో మగ్గం, నేత కార్మికుడిని పరిశీలిస్తున్న చేనేత జౌళి శాఖ అధికారులు

భూదాన్‌పోచంపల్లి, మార్చి 5 : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన చేనేత త్రిఫ్ట్ (పొదుపు) పథకానికి దరఖాస్తు చేసుకున్న చేనేత కార్మికులు అర్హులైన వారిని గుర్తించేందుకు భూదాన్‌పోచంపల్లిలో చేనేత జౌళి శాఖ అధికారులు బుధవారం పరిశీలించారు. చేనేత కార్మికులు మగ్గం నేస్తున్నారా, జియో ట్యాగ్ నంబర్, అనుబంధ కార్మికుల పనిచేస్తున్నారా, కాటన్, పట్టు నేస్తున్నారా తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. అర్హులైన వారిని గుర్తించేందుకు క్షేత్రస్థాయిలో వార్డుల వారీగా పర్యటిస్తున్నట్లు చేనేత జౌళి శాఖ డీఓ శ్రీనివాసరావు తెలిపారు.

ఇండియన్ పెట్రోల్ బంకులో తనిఖీ

భూదాన్‌పోచంపల్లి ఇండియన్ పెట్రోల్ బంకులో పెట్రోల్‌ను పరిశీలిస్తున్న ఆర్ఐ గుత్తా వెంకటరెడ్డి

భూదాన్ పోచంపల్లి, మార్చి 5 : పట్టణ కేంద్రంలోని ఇండియన్ పెట్రోల్ బంకులో పెట్రోల్‌ను ఆర్ గుత్తా వెంకటరెడ్డి బుధవారం పరిశీలించారు. పెట్రోల్‌లో నీళ్లు కలుస్తున్నాయని, వాహనాలు తరచుగా చెడిపోతున్నాయని, కల్తీ పెట్రోల్‌ను విక్రయిస్తున్నారని ఫిర్యాదు మేరకు బంకును ఆయన తనిఖీ చేశారు. సంబంధిత అధికారులకు సమాచారం అందించారు. పెట్రోల్‌ను శాంపిల్ తీసుకొని బాటిల్‌ను సీజ్ చేశారు. రేపటి వరకు బాటిల్‌ను పరిశీలిస్తామని ఆర్ఐ తెలిపారు.

వివిధ వేషధారణలో చిన్నారులు

స్వపరిపాలన దినోత్సవం

వలిగొండ, మార్చి5: మండలంలోని సంగెం అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం స్వపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రంలోని చిన్నారులు జాతీయ నాయకుల వేషధారణలో ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, రేణుక, జనార్దన్‌రెడ్డి, మాధవి, సత్తమ్మ, అంగన్‌వాడీ టీచర్ ప్రేమలత చిన్నారులు పాల్గొన్నారు.

మంటలు అంటుకొని టేకు చెట్లు దగ్ధం

రాయిపల్లిలో కాలిపోయిన టేకు చెట్లు

ఆత్మకూరు (ఎం), మార్చి 5 : మండలంలోని రాయిపల్లిలో మంగళవారం రాత్రి ప్రమాదవశాత్తు మంటలు అంటుకోవడంతో అదే గ్రామానికి చెందిన జట్ట శ్రీనివాస్ తన వ్యవసాయ భూమి గట్ల వద్ద పెంచుతున్న సుమారు 200 టేకు చెట్లు కాలిపోయాయి. మంటలంటుకున్న విషయం తెలిసి మోత్కూర్‌లోని పైరింజన్ కార్యాలయానికి సమాచారం అందివ్వడంతో అక్కడికి వచ్చి ఆర్పి వేయడంతో పెద్ద ప్రమాదం తప్పింది.

మహిళలు అన్నిరంగాల్లో ముందుండాలి

క్రీడా పోటీలను పరిశీలిస్తున్న కలెక్టర్ హనుమంతరావు

● కలెక్టర్ హనుమంతరావు

భువనగిరి కలెక్టరేట్, మార్చి 5 : మహిళలు అన్ని రంగాల్లో ముందు వరుసలో ఉండాలని కలెక్టర్ హనుమంతరావు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని కలెక్టర్ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన ఆటల పోటీలను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు క్రీడల్లో పాల్గొని మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వం పెంపొందించుకోవాలన్నారు. క్రీడల్లో భాగంగా టెన్నికాయిట్, షటిల్, చెస్, క్యారమ్, స్కిప్పింగ్, లెమన్ స్పూన్, స్పీడ్ వాక్, రన్నింగ్, మ్యూజికల్ బాల్, గ్లాస్ పిరమిడ్ , సింగింగ్, మ్యూజికల్ చైర్ తదితర పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి, స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ గంగాధర్, జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి కె. ధనంజనేయులు, జడ్పీ సీఈఓ శోభారాణి, యాదగిరి గుట్ట ఆలయ ఈఓ. భాస్కర్‌రావు, స్టేట్ ట్రెజరీ, జాక్ చైర్మన్ మందడి ఉపేందర్‌రెడ్డి, స్టేట్ గెజిటెడ్ అఫీసర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జగన్, ఎస్‌జీఎఫ్ సెక్రటరీ దశరథరెడ్డి, వివిధ పాఠశాలల పీడీలు, పీఈటీలు, ప్రభుత్వ శాఖలకు చెందిన మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

పనులను సమగ్రంగా చేపట్టాలి: కలెక్టర్

భువనగిరి కలెక్టరేట్ : పనులను సమగ్రంగా చేపట్టి ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని కలెక్టర్ హనుమంతరావు సూచించారు. కలెక్టర్ కార్యాలయం నుంచి బుధవారం ఆయన టెలీకాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, ఉపాధి హామీ అదనపు కార్యక్రమ అధికారులు, ఇంజినీరింగ్ కన్సల్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. గ్రామాల్లోని నర్సరీల్లో మొక్కల సంరక్షణ, నీడ కోసం షేడ్ నెట్‌ల ఏర్పాటును త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. రోడ్డుకు ఇరువైపులా నాటిన మొక్కల సంరక్షణతోపాటు నీళ్లు పోసేందుకు తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎక్కువ మందితో ఉపాధి హామీ పథకం పనులు చేయించాలని అన్నారు. స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా నిర్మించుకున్న వ్యక్తిగత మరుదొడ్డి నిర్మాణం పనులను త్వరితగతిన పూర్తిచేసి, ఫొటో క్యాప్చర్ చేయాలని ఆదేశించినారు. ఈటెలీ కాన్ఫరెన్స్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదానికి గురైన వ్యక్తి మృతి

చౌటుప్పల్ రూరల్, మార్చి5 : మండలంలోని దండుమల్కాపురం గ్రామ పరిధిలో నేషనల్ హైవే 65పై గత నెల ఫిబ్రవరి 17న రోడ్డు ప్రమాదానికి గురైన ఎండీ అల్మాగిర్(48) బుధవారం గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పోచంపల్లి మండలం పిలాయిపల్లి గ్రామానికి చెందిన అల్మాగిర్ బైక్‌పై చౌటుప్పల్ వైపు వస్తుండగా ప్రమాదవశాత్తు బైక్‌పై నుంచి కిందపడి రోడ్డు పక్కన ఉన్న డివైడర్‌ను బలంగా తాకడంతో తీవ్ర గాయాలు అయ్యాయి. ఆయన్ను గాంధీ ఆసుపత్రికి తరలించగా బుధవారం చికిత్స పొందుతూ మృతి చెందాడు. చౌటుప్పల్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వ్యక్తి ఆత్మహత్య

రామలింగస్వామి

మోత్కూరు, మార్చి5: మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలో చెట్టుకు ఉరేసుకొని ఒకరు ఆత్మహత్య చేసుకున్నారు. ఈ ఘటన బుధవారం పట్టణంలో చోటు చేసుకుంది. స్థానికుల, పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణంలోని అంగడి బజార్‌కు చెందిన బీసు రామలింగస్వామి(55) సుందరయ్య కాలనీ సమీపంలో చెట్టుకు ఉరి వేసుకొని మృతి చెందాడు. గత కొంత కాలంగా అనారోగ్యంతో ఉంటున్న రామలింగస్వామి మానసిక స్థితి బాగా లేక జీవితం పై విరక్తి చెందినట్లు కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు ఘటనను పరిశీలించారు. మృత దేహాన్ని పోస్టు మార్టం కోసం రామన్నపేట ప్రభుత్వ దవాఖానకు తరలించారు. మృతుడికి భార్య భాగ్యమ్మ, కుమార్తె, ఇద్దరు కుమారులు ఉన్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ డి.నాగరాజు తెలిపారు.

రాధా థంపన్‌కు నివాళులు

భూదాన్‌పోచంపల్లి, మార్చి 5 : పురపాలక కేంద్రంలోని అయ్యప్ప స్వామి దేవాలయ ఫౌండర్, చైర్మన్ రామవర్మ తంపన్ సతీమణి రాధా తంపన్ బుధవారం మృతిచెందారు. ఆమె చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అయ్యప్ప భక్త సమాజం ప్రతినిధులు రాపోలు రామచంద్రం, బొబ్బల జైపాల్ రెడ్డి, బొడిగె బాబు, దోర్నాల గణేశ్, బొడిగె లింగం, గుండు శ్రీరాములు, మక్తాల పోచయ్య, పగటిమర్రి ప్రవీణ్, కర్నాటి చందు ఉన్నారు.

అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు

మోత్కూరు మండలం పొడిచేడు శివారులో మూసీ నదిని పరిశీలించి పోలీసులను అడిగి తెలుసుకుంటున్న నల్లగొండ ఎస్పీ శరత్‌చంద్ర

● నల్లగొండ ఎస్పీ శరత్‌చంద్ర పవార్

మోత్కూరు, మార్చి5: ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలోని మూసీ నది నుంచి ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్ హెచ్చరించారు. మండలంలోని పొడిచేడు–నార్కట్‌పల్లి మండలంలోని అమ్మనబోల్ గ్రామాల పరిధిలోని మూసీ నది పరీవాహక ప్రాంతంలో బుధవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్రమ రవాణాకు అడ్డు కట్ట వేయాలని స్థానిక పోలీసులను ఆదేశించారు. అక్రమ ఇసుక తరలింపును ప్రోత్సహించే వారిపైన చర్యలు తప్పవన్నారు. అమ్మనబోల్‌లో ఈ రోజు నుంచి పోలీస్ పికెట్ ఏర్పాటు చేసి ఈ ప్రాంతం గుండా వచ్చి పోయే వాహనాల వివరాలను సేకరించి నోట్ చేయాలని ఆదేశించారు.

సిరిపురం చేనేత సహకార సంఘ పాలక వర్గానికి బాధ్యతలు

సిరిపురం పాలకవర్గ సభ్యులకు ఉత్తర్వుల కాపీని అందజేస్తున్న ఆర్‌డీడీ పద్మ

రామన్నపేట, మార్చి5 : మండలంలోని సిరిపురం చేనేత సహకార సంఘం పర్సన్ ఇన్‌చార్జిని తొలగించి, తాజాగా పాలకవర్గ అధ్యక్షుడిగా అప్పం రామేశ్వరంతోపాటు పాలకవర్గ సభ్యులకు రీజినల్ డిప్యూటీ డైరెక్టర్, జిల్లా చేనేత జౌళి శాఖ ఇన్‌చార్జి సహాయ సంచాలకులు బి. పద్మ బాధ్యతలు అప్పగించారు. భువనగిరిలోని తన కార్యాలయంలో బుధవారం ఆమె ఉత్తర్వుల కాపీని పాలకవర్గ సభ్యులకు అందజేశారు. ఈ మేరకు గురువారం సంఘం అధ్యక్షుడిగా అప్పం రామేశ్వరం, ఉపాధ్యక్షుడిగా రాపోలు లక్ష్మమ్మ, ప్రధానకార్యదర్శిగా జెల్ల లక్ష్మీనారాయణ, కోశాధికారిగా ఏలె నర్సింహ, కార్యవర్గ సభ్యులుగా రాపోలు రమేశ్, గుండు రాజు, రాపోలు పాపయ్య, సంగిశెట్టి వెంకటమ్మ, అప్పం శ్రీను, రాపోలు శ్రవణ్ పదవీ బాధ్యతలు చేపట్టనున్నారు.

వెంకట్రామయ్య చెరువుకు హద్దు రాళ్లు ఏర్పాటు చేయాలి

తాసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న మత్స్యపారిశ్రామిక సంఘం నాయకులు, సభ్యులు

రామన్నపేట, మార్చి5: మండల కేంద్రంలోని వెంకట్రామయ్య చెరువుకు హద్దురాళ్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ మత్స్య పారిశ్రామిక సంఘం ఆధ్వర్యంలో బుధవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తాసీల్దార్ లాల్ బహదూర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా సొసైటీ అధ్యక్షుడు కందుల హన్మంతు మాట్లాడుతూ... మండలంలోని మత్స్య పారిశ్రామిక సహకార సంఘం పరిధిలోని చెరువులు, కుంటలకు హద్దురాళ్లను ఏర్పాటు చేయాలన్నారు. మత్స్యకారులకు జీవనాధారమైన చెరువులు, కుంటలను కబ్జాల బారి నుంచి కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి పిట్టల మత్స్యగిరి, నాయకులు రేపాక రాజు, బచ్చరాములు, సాధుల యాదగిరి, రేపాక పోచమ్మ, కందుల లలిత, రాములమ్మ, లక్ష్మమ్మ, శంకరయ్య, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ పాల బిల్లులను వెంటనే చెల్లించాలి

ఆలేరు టౌన్ : మాట్లాడుతున్న ఆలేరు పాల సంఘం డైరెక్టర్ జల్లి నర్సింహులు

భువనగిరి కలెక్టరేట్, మార్చి 5 : పాల రైతులకు బకాయి పడ్డ రూ.85 కోట్ల వెంటనే పాల చెల్లించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజుగౌడ్ డిమాండ్ చేశారు. మండలంలోని నమాత్‌పల్లి పాల సహకార సంఘం వద్ద పాడి రైతులతో కలిసి ఈ నెల 11న కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ, రంగారెడ్డి జిల్లాలకు సంబంధించిన మదర్ డెయిరీ సంస్థ అప్పుల్లో కూరుకుపోయిందని, అందుకు సంస్థను గట్టెక్కించాలంటే సంస్థ ఆస్తులను అమ్మాల్సి వస్తుందని మదర్ డెయిరీ చైర్మన్ ప్రకటించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. రోజుకు లక్ష 15 వేల లీటర్ల పాలను సేకరిస్తున్న మదర్ డెయిరీ సంస్థ వ్యాపారం చేయడంలో ఘోరంగా విఫలమైందని అన్నారు. విజయ డెయిరీ 15 రోజులకు ఒకసారి ఇవ్వాల్సిన పాల బిల్లులను చెల్లించకపోవడం వల్ల రైతులు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో పాల సంఘం చైర్మన్ నాగు క్రాంతికుమార్, మాజీ చైర్మన్ జిట్ట సత్తిరెడ్డి, మాజీ చైర్మన్ ఎల్లంల వెంకటేశం, మాజీ పాల సంఘం సెక్రటరీ అతికం మధు, జిట్ట రాజిరెడ్డి, జిట్ట రవీందర్‌రెడ్డి, నాగు నర్సింగరావు, ఉడుత సిద్ధులు, జిట్ట చంద్రారెడ్డి, కంబాలపల్లి జంగయ్య, ఎల్లంల వెంకటేశం, ఎల్లంల జంగయ్య, ఐలయ్య పాల్గొన్నారు.

బీబీనగర్ : పాల రైతులకు పెండింగ్ బకాయి బిల్లులు చెల్లించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి సంబంధిత యాజమాన్యాలను డిమాండ్ చేశారు. బీబీనగర్ మండల కేంద్రంలో బుధవారం పాల రైతులతో కలిసి ఈ నెల 11న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. సీపీఎం మండల కార్యదర్శి గాడ్ శ్రీనివాస్, రైతులు బింగి అచ్చయ్య, పిట్టల కుమార్, సల్ల రాజు, ఉప్పలంచి సురేశ్, పల్లేటి జగన్, సందెల సత్తయ్య పాల్గొన్నారు.

ధర్నాను విజయవంతం చేయాలి

బొమ్మలరామారం : పాల ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 11న కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యుడు ర్యాకల శ్రీశైలం అన్నారు. బుధవారం మండల కేంద్రంలో పాల రైతుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నష్టాల పేరుతో డెయిరీలను మూసివేస్తే 70వేల రైతు కుటుంబాలు ఆర్థికంగా నష్టపోయే ప్రమాదం ఉందని తెలిపారు. రైతులు పాపిరెడ్డి, రాజయ్య, శ్రీను, మల్లేశ్

పాడి రైతుల పక్షాన పోరాటం

ఆలేరు టౌన్ : పాడి రైతుల పెండింగ్ బిల్లులను మదర్ డెయిరీ, విజయ డెయిరీలు వెంటనే చెల్లించాలని, లేకపోతే ఆందోళనలు చేస్తామని ఆలేరు పాల సంఘం డైరెక్టర్, గొర్ల కాపరుల సంఘం జిల్లా డైరెక్టర్ జల్లి నర్సింహులు డిమాండ్ చేశారు. ఆలేరు పట్టణంలో బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పాడి రైతులకు 5 నెలల నుంచి బిల్లు చెల్లించడం లేదని, నెలలో రెండు పర్యాయాలు ఇవ్వాల్సిన బిల్లు ఇవ్వడం లేదని అన్నారు. గత ప్రభుత్వం పాడి రైతులకు నాలుగు రూపాయలు ఇన్సెంటివ్ ఇచ్చిందని, ప్రస్తుత ప్రభుత్వం కూడా ఇవ్వాలని డిమాండ్ చేశారు. మాజీ ఏఎంసీ డైరెక్టర్ పత్తి వెంకటేశ్, ఆలేటి బాలకిషన్, బింగి సత్యనారాయణ రైతులు పాల్గొన్నారు.

ఈ నెల 11న కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహించనున్న ధర్నా కరపత్రాలను ఆవిష్కరిస్తున్న మాటూరి బాల్‌రాజ్‌గౌడ్, రైతులు

మహిళా చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

మాట్లాడుతున్న మాధవీ లత

● జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మాధవీ లత

భువనగిరి అర్బన్, మార్చి 5: మహిళలు, విద్యార్థినులు మహిళా చట్టాలపై అవగాహన పెంచుకోవాలని జిల్లా న్యాయసేవ అధికార సంస్థ కార్యదర్శి వి.మాధవీ లత అన్నారు. మహిళ సాధికారతపై వారం రోజులు నిర్వహించనున్న న్యాయ విజ్ఞాన సదస్సులో భాగంగా బుధవారం పట్టణంలోని మాస్ నర్సింగ్ స్కూల్లో విద్యార్థినులకు న్యాయ విజ్ఞాన సదస్సుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు చట్టపరమైన హక్కులు, పథకాలపై అవగాహన కల్పించుకుని అన్నింటిలో పురోగమించాలని తెలిపారు. విద్యార్థి దశ నుంచే మహిళా చట్టాలు, హక్కులపై అవగాహన పెంచుకుని, సమాజంలో మహిళలను చైతన్యవంతులుగా చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ మాధవరెడ్డి, లెక్చరర్ స్వాతి, నర్సింగ్ విద్యార్థినులు పాల్గొన్నారు.

కొండపోచమ్మ సాగర్ ద్వారా చెరువులను నింపాలి

హన్మాపురంలో ఎండిన వరి పొలంలో మాట్లాడుతున్న సీపీఎం నాయకుడు నరసింహ

● ఎండిన పంటలకు ఎకరానికి రూ.25 వేల పరిహారం ఇవ్వాలి : సీపీఎం

భువనగిరి కలెక్టరేట్, మార్చి 5 : కొండపోచమ్మ సాగర్ నుంచి నీటిని విడుదల చేసి మండలంలోని చెరువులను నింపాలని, ఎండిపోయిన వరి పంటలకు ఎకరానికి రూ.25వేల నష్ట పరిహారం చెల్లించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నరసింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల పోరాటంలో భాగంగా బుధవారం మండలంలోని హన్మాపురం గ్రామంలో ఎండిపోయిన పంట చేలను ఆయన పరిశీలించి మాట్లాడారు. గ్రామ పరిధిలోని చెరువు ఎండిపోవడంతో భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటిపోయాయన్నారు. నాట్లు వేసే సీజన్‌లో కొండపోచమ్మ ద్వారా నెల రోజుల్లో నీళ్లు తీసుకొస్తామని రైతాంగానికి స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి హామీ ఇవ్వడంతో ఈప్రాంత రైతులు వందల ఎకరాల్లో వరి సాగు చేశారని తెలిపారు. నాట్లు వేసి మూడు నెలలు గడుస్తున్నా చెరువులోకి నీళ్లు తీసుకురాకపోవడం వల్ల వరి పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటివరకు గ్రామంలో 50 నుంచి 60 ఎకరాలకుపైగా వరి పంట పూర్తిగా ఎండిపోయిందన్నారు. ఇప్పటికైనా కొండపోచమ్మ ద్వారా చెరువులను నింపాలని, బస్వాపురం రిజర్వాయర్‌లోకి నీళ్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, శాఖ కార్యదర్శి మోట ఎల్లయ్య, రైతులు ఎర్రబోయిన రమేశ్, రంగనారాయణ, ఎర్రబోయిన నరసింహ, ఎర్రబోయిన ఐలయ్య, ఎర్రబోయిన అంజయ్య, బాల్ద మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

కమలమ్మ కుటుంబానికి ఆర్థిక సాయం


హన్మాపురంలో ఆర్థిక సాయం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకుడు నాగపురి కృష్ణ

భువనగిరి కలెక్టరేట్, మార్చి 5 : అనారోగ్యంతో మృతిచెందిన మండలంలోని హన్మాపురం గ్రామానికి చెందిన కొన్నె కమలమ్మ కుటుంబ సభ్యులకు బీఆర్ఎస్ జిల్లా నాయకుడు ర్యాకల శ్రీనివాస్ సహకారంతో రూ.5వేల ఆర్థిక సాయాన్ని బీఆర్ఎస్ నాయకులు నాగపురి కృష్ణ బుధవారం అందజేశారు. అడిగిన వారికి లేదనకుండా నిస్వార్థంగా సహాయం చేస్తున్న ర్యాకల శ్రీనివాస్‌కు భవిష్యత్తులో అన్నివర్గాల ప్రజలు అండగా ఉంటారని ఈ సందర్భంగా నాగపురి కృష్ణ అన్నారు. వారి వెంట బీఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు ఉన్నారు.

కొరటికల్‌లో..

ఆత్మకూరు(ఎం) : మండలంలోని కొరటికల్ గ్రామానికి చెందిన వల్లపు విజయేందర్ రెండు రోజుల క్రితం మృతి చెందాడు. ఆయన కుటుంబానికి కేహెచ్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కొప్పుల హరిదీప్‌రెడ్డి సహకారంతో రూ.5వేలను బుధవారం స్థానిక బీఆర్ఎస్ నాయకులు అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పురు